# భూ వివాదంలో ఘర్షణ

## ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: ఉండాలా మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలోని మద్దిరెడ్డి పల్లె గ్రామ సమీపంలో భూమి విషయంలో పెసల నారాయణరెడ్డి, పెసల జయరాంరెడ్డి కుటుం బాలకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వివరాలులోకి వెళ్తే సుమారు 15 సంవత్స రాల నుంచి భూ విషయంపై వివాదాలు నడుస్తూ ఉండే ఈ క్రమంలో సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో మదిరెడ్డిపల్లి గ్రామానికి పోలవరం వైపు న గల వ్యవసాయ పొలంలో ఇరవర్గాలు గొడవపడి కట్టెలు వేట గొడవలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న గా ఈ దాడిలో పెసలు నారాయణరెడ్డి, మిగతా 3పేజీలో

18 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
మంగళవారం 01 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# అయ్యో..పెద్దాయన!

## ఇక.. లూప్‌లైన్‌లోకి..?

- మైదుకూరు నియోజక వర్గంలో వైసీపీ నాయకత్వ మార్పు?
- లూప్‌లైన్ లోకి మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి
- అనధికారికంగా జడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డికి బాధ్యతలు
- ఎంపీ అవినాష్ మద్దతు.. అధినేత జగన్ భరోసా
- అందులో భాగంగానే జడ్పీ చైర్మన్ పదవికోసం భారీగా ఖర్చు
- ఇంఛార్జి మార్పునకు ససేమీరా అంటున్న పెద్దాయన
- తన కుమారుడు నాగిరెడ్డికి అవకాశం ఇవ్వాలంటూ పట్టు



కడప బ్యూరో - మేజర్ న్యూస్

జిల్లా వైసీపీలో పెద్ద దిక్కుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి పెద్ద కష్టమే వచ్చింది. ప్రక్షాళన పేరుతో మైదుకూరు నియోజక వర్గ వైసీపీ నాయకత్వ మార్పు ప్రారంభమైంది. క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా ఆయన స్థాయికి తగినట్టే పెద్ద పదవి కట్టబెట్టి మైదుకూరు బాధ్యతల నుంచి తప్పించే దిశగా అధిష్టానం పావులు కదిపింది. ఆయన స్థానంలో జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డికి బాధ్యతలు కట్టబెట్టేందుకు ఆపార్టీ అధినేత వైయస్ జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆమేరకు మైదుకూరు పార్టీ శ్రేణులకు అధిష్టానం సంకేతాలు ఇచ్చింది. ఇప్పటికే పెద్దాయన రఘురామిరెడ్డితో సఖ్యతలేని నియోజక వర్గ వైసీపీ నేతలు లక్కపిడతల 'రామగోవింద' భజన మొదలు పెట్టారు. జగన్ ఆదేశిస్తే వచ్చే ఎన్నికల్లో నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీకి సై అంటూ జడ్పీ చైర్మన్ ప్రకటించారు. అయితే కండిషన్ అప్లై అన్నట్లు పెద్దయానకు ఇవ్వకుంటే నేనే పోటీ అంటూ ఉత్సాహంగా చెబుతున్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డి కూడా భజన బృందానికే మద్దతుగా ఉండటంతో పాపం పెద్దాయన ఎవరికి తన మానసిక సంఘర్షణను చెప్పుకోవాలో తెలియక నలిగిపోతున్నారు. గత ఎన్నికల్లో కుమారుడికి టిక్కెట్ ఇప్పించుకునేందుకు శక్తికిమించి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మరి నియోజక వర్గంలో ప్రస్తుతం పార్టీ నాయకత్వ మార్పును ఎలా అడ్డుకోవాలో, ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొవాలో రఘురాముడికి అంతుచిక్కడం లేదు. మిగతా 2పేజీలో

గ్యాస్ నిక్షేపలపై కొనసాగుతున్న

# సర్వే..

- సెన్సార్ కేబుల్ లతో పరిశోధన
- పొలాల్లో జల్లెడ పడుతున్న ఓఎన్‌జిసి
- ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఈ ప్రాంతంలో భూమిలో దాగి ఉన్న క్రూడ్ ఆయిల్ గ్యాస్ నిక్షేపాలను కనుగొనేందుకు ఆయిల్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్( ఓఎన్ జిసి) మరోమారు రంగంలోకి దిగిందిఅత్యాధునిక సెన్సార్లు కేబులు రిగ్గు యంత్రాలతో పొలాలలో పరిశోధన చేస్తోంది గత 2023 ఏడాది రాజుపాళెం మండలం పుణ్యక్షేత్రమైన వెల్లాల కేంద్రంగా 3డి సర్వే నిర్వహించారు ప్రధానంగా కుందూ నది తీరా ప్రాంతం చుట్టుపక్కల గ్రామాలు పొలాలలో భూమిలో దాగి ఉన్న నిక్షేపాల కోసం అత్యాధునిక యంత్రాలతో కూడిన వాహనాలతో సర్వే జరిపారు ప్రస్తుతం ఓఎన్‌జిసి బృందం 2డి సర్వే మొదలు పెట్టింది మిగతా 2పేజీలో

ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి

# విస్తృత ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ప్రతినిధి - మేజర్‌న్యూస్ : అత్యంత చారిత్రాత్మక ప్రాశస్త్యం ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఒంటిమిట్ట టిటిడి మిగతా 2పేజీలో

జిల్లాలో భక్తి శ్రద్ధలతో ..

# ఈద్-ఉల్-ఫితర్



3లో

# అయ్యో.. పెద్దాయన!

(మొదటి పేజీ తరువాయి)



సుధీర్ఘకాలం రాజకీయ అనుభవం ఉన్న మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డికి గెలుపోటములు సహజమేనని స్పష్టంగా తెలుసు. అయితే ఏ పార్టీలో ఉన్నా ఆపార్టీ నియో జకవర్గ బాధ్యలన్నీ తనవే. పార్టీ నాయకత్వం కోసం మరొకరు పోటీ దరిదాపుల్లో కూడా ఉండే వారు కాదు. ఆయా పార్టీల అధిష్టానాలు కూడా ప్రొత్సహించేవి కాదు. కానీ ప్రస్తుతం పరిస్థితు లు మారిపోయాయి. నేతలపై పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి పెరిగినా, అధిష్టానం అనుకున్న విధం గా సదరు నేత పని చేయకపోయినా వెంటనే నాయకత్వాన్ని మార్చేందుకు అధినేతలు ఏమా త్రం వెనకడుగు వేయటం లేదు. కొత్త నాయకత్వానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు. ముగిసిన ఎన్నికల్లోనే వైసీపీ అధినేత వైయస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా చేసిన నియోజక వర్గాల్లో నాయకత్వ మార్పు మన కళ్ళ ముందు ఉంది. దీని ప్రభావం ఎన్నికల ఫలితాల్లోనూ స్పష్టంగా కనిపించింది. అయినా వైసీపీ అధినేత ఏమాత్రం వెనక్కి తగ్గటం లేదు. ఎన్నికల ముం దు చేయలేకపోయిన నాయకత్వ మార్పును ప్రస్తుతం జగన్ కొనసాగిస్తూనే ఉన్నారు. జిల్లాకు సంబంధించి గత ఎన్నికల్లో మూడు నియోజక వర్గాల నుంచి కొత్త అభ్యర్థులు బరిలో దిగుతా రని చెబుతూ వచ్చి చివరకు పాతనేతలకే టిక్కెట్లు కట్టబెట్టారు. అందులో మైదుకూరు నియోజక వర్గం కూడా ఉందన్నది అందరికి తెలిసిన విషయమే. అప్పటికే ఎమ్మెల్యేగా కొనసాగుతున్న తన కు టిక్కెట్ వద్దని తన కుమారుడు నాగిరెడ్డికి టిక్కెట్ ఇవ్వాలని రఘురామిరెడ్డి కోరుతూ వచ్చా రు. తనకు వయస్సు రిత్యా ఇబ్బందులు ఎదురవుతాయని అధినేతకు పెద్దాయన విన్నవించు కుంటూ వచ్చారు. దీనిపై జగన్ కూడా ఆచితూచి స్పందించారు. ఇంటలిజెన్స్‌తో పాటు పలు ప్రైవేటు సర్వే నివేదికలు తెప్పించుకున్నారు. కానీ, రఘురాముడి కోరికకు మద్దతుగా నివేదికల ఫలితాలు రాలేదని తెలిసింది. ప్రత్యామ్నాయం లేక అధినేత పెద్దాయనకే టిక్కెట్ ఇచ్చి పోటీ చేయాల్సిందేనని చెప్పి బరిలోకి దింపారు. ఈ నేపథ్యంలో జగన్ మైదుకూరు నియోజక వర్గ పార్టీ నాయకత్వ మార్పుపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. పెద్దాయన సేవలు పార్టీకి ఉపయోగించుకోవాలని భావించి కొత్త నాయకత్వంపై ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఆ బాధ్యతలను కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డికి కట్టబెట్టారు. మైదుకూరుపై ప్రత్యేక చొరవ తీసుకున్న అవినాష్ పలుకోణాల్లో పరిశీలించి బిమఠం జడ్పీటీసీ రామగోవిందరెడ్డిపై మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. దీంతో అధినేత జగన్ కూడా అవినాష్ ప్రతిపాదనకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని ప్రక్షాళన చేస్తున్న వైయస్ జగన్ సొంత జిల్లా కడపపై కూడా సీరియస్‌గానే దృష్టి సారించారు. ఈ క్రమంలో జిల్లాలో కూడా పార్టీ పరమైన మార్పులు జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డిని నియమించడం, కమలాపురం పార్టీ ఇంఛార్జిగా నరేన్ రామాంజులరెడ్డిని ప్రకటించారు. జమ్మలమడుగు బాధ్యతలు కూడా అనధికారికంగా ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డికి కట్టబెట్టడం, బద్వేల్‌లో పార్టీ సమన్వయ బాధ్యతలు ఎమ్మెల్సీ గోవిందరెడ్డికే అప్పగించడం, కడప నియోజక వర్గ ఇంఛార్జి మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషానే అని తేల్చేశారు. వీరందరి సమన్వయ బాధ్యతను ఎంపీ అవినాష్‌కు అప్పగించారు. ఈ క్రమంలో మైదుకూరు నాయకత్వ బాధ్యతలు మార్చాల్సిన అవసరం ఉందని జగన్ భావించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే రామగోవిందరెడ్డిని జడ్పీ చైర్మన్ స్థానంలో కూర్చోపెట్టి వచ్చే ఎన్నికల నాటికి మైదుకూరుపై పూర్తి స్థాయి పట్టు సాధించాలని అధిష్టానం యోచిస్తోంది. అయితే పెద్దాయన రఘురాముడిని ఒప్పించిన తరువాతే ఆమేరకు పావులు కదుపుతున్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యసభ స్థానం ఇచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. గత వారం రోజుల క్రితం రఘురామిరెడ్డికి పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇలా పెద్దాయనను గౌరవంగానే ట్రాక్ తప్పించే ప్రయత్నాలు మొదలయ్యాయని చెప్పవచ్చు. జడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డికి సొంత మండలం బ్రహ్మంగారిమఠంలో మంచి పట్టు ఉంది. పదేళ్లుగా జడ్పీటీసీగా ఉన్నారు. అదేవిధంగా 15 ఏళ్ళుగా మైదుకూరులో నివాసం ఉంటూ పార్టీ శ్రేణులతో మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఖాజీపేట, దువ్వూరు మండలాల్లో పెద్దాయ న రఘురామిరెడ్డి వ్యతిరేక వర్గాలు ఇప్పటికే రామగోవిందరెడ్డితో కలిశాయి. ఇటీవల జడ్పీ చైర్మన్ ఎన్నికతో పాటు ఖాజీపేట మండల ఉపాధ్యక్ష స్థానానికి ఎన్నిక జరిగింది. ఇందులో రఘురామిరెడ్డి వ్యతిరేక వర్గం ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి నిలిపిన ఎంపీటీసీ ఉపాధ్యక్ష స్థానాన్ని కైవసం చేసుకున్నారు. చాపాడు పెద్దాయన సొంత మండలం ఇక్కడ ఆయనకు పూర్తిస్థాయిలో పట్టుంది. ఈ క్రమంలో రామగోవిందరెడ్డికి మైదుకూరు బాధ్యతలు అప్పగించేందుకు అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఆమేరకు పార్టీలో జోరుగా చర్చ సాగుతోంది. అధినేత కూడా భరోసా ఇచ్చినట్లు సమాచారం. అందువల్లే ఏడాదిన్నర గడువు కూడా లేని జడ్పీ చైర్మన్ స్థానం పార్టీ చేయి దాటిపోకుండా ఉండేందుకు గోవిందరెడ్డి భారీగానే ఖర్చు చేసినట్లు జడ్పీటీసీలు బహిరంగంగానే చెబుతున్నారు. ప్రస్తుతం అధికారికంగా నియోజక వర్గ బాధ్యతలు రామగోవిందరెడ్డికి అప్పగించకపోయినా ఇక నుంచి ఆయన పూర్తి స్థాయిలో మైదుకూరుపై దృష్టి సారించాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం. అయితే పెద్దాయన రఘురామిరెడ్డి మాత్రం అంత త్వరగా మైదుకూరు పార్టీ బాధ్యతల నుంచి తప్పుకునేందుకు సిద్ధంగా లేరని తెలుస్తోంది. తన తరువాత తన కుమారుడు నాగిరెడ్డికి బాధ్యతలు కట్టబెట్టాలని కోరుతున్నారు. వచ్చే ఎన్నికల్లోను తన కుటుంబానికే టిక్కెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అయితే దీనిపై అధినేత వైయస్ జగన్ ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాల్సి ఉంది. ఏదిఏమైనప్పటికీ దశాబ్దాల పాటు మైదుకూరు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక పేజీలు లిఖించుకున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నుంచి పార్టీ పగ్గాలు చేజారిపోతుండటం గమనార్హాం.

# ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, డిఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5వ వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ఎప్రిల్ 11వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ. టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా. ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి విజిలెన్స్, సెక్యూరిటీ అధికారులు సంపూర్ణ సహకారాలు అందించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా.. ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల వద్ద ప్రత్యేక పోలీసు భద్రతా సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. వాహనల ద్వారా వచ్చే భక్తులకు, బస్సుల ద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. లిలి టీటీడీ జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ.. టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు.



**బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలు..**

ఏప్రిల్ 5వ తేదీ బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమంతో ప్రారంభమవుతాయని, 6వ తేదీ శ్రీరామనవమి రోజున మొదటి రోజు ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రారంభం, పోతన జయంతి, కవి సమ్మేళనం, సాయంత్రం శేష వాహన అలంకారం కార్యక్రమాలు జరుగుతాయి. ఏప్రిల్ 7వ తేదీ వేణు గానాలంకారం, హంస వాహనం, ఏప్రిల్ 8వ తేదీ వటపత్ర శాయి అలంకారం, సింహ వాహనం, 9వ తేదీ నవనీత కృష్ణాలంకారం, హనుమత్సేవ. 10వ తేదీ మోహినీ అలంకారం, గరుడసేవ 11వ తేదీ శివదనుర్భంగాలంకారం, సాయంత్రం సీతారాముల కల్యాణాన్ని, గరుడ వాహన సేవలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య పట్టు వస్త్రాలు సమర్పిస్థారని సమాచారం. 12న రథారోహణం, రథోత్సవము, ఏప్రిల్ 13న కాళీయమర్ధనాలంకారం, అశ్వవాహనం. 14వ తేదీన చక్రస్నానము, మహాపూర్ణాహుతి, ధ్వజావారోహణం, 15న పుష్పయాగము జరుగనుంది.

**ఆలయ దర్శనం, కళ్యాణ వేదిక పరిశీలన :**

అంతకు మునుపు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తితిదే అధికారులు, జిల్లా అధికారులతో కలిసి.. ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా అపరిశీలించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, టిటిడి డిప్యూటీ ఈవో నగేష్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, సిపివో వెంకటరావు, డీపీఓ, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, ఈపీఆర్ పిఆర్వోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# గ్యాస్ నిక్షేపలపై కొనసాగుతున్న సర్వే..

(మొదటి పేజీ తరువాయి)



కడప జిల్లాతో పాటు నంద్యాల, సత్యసాయి, అనంతపురం జిల్లాలో ఓఎన్‌జిసి భూమిలో దాగి ఉన్న చమురు సహజవాయువు నిక్షేపాలపై సర్వే చేస్తున్నట్లు సమాచారం ప్రస్తుతం మండ లంలోని కొర్రపాడు గ్రామం దగ్గరలోని పొలాలు ప్రొద్దుటూరు మండల పరిధిలో ఈ సర్వే చేస్తున్నారు. పొలాలలో రిగ్గు వాహనం సహాయంతో బోర్లు వేసి అక్కడ నుంచి సెన్సార్లు కేబుల్ సహాయం తో పరిశోధనలు చేస్తుండడంతో ఈ సర్వేపైప్రజల్లో మరింత ఆసక్తి పెరుగుతోంది ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్న పరిశోధన సర్వేల వివరాలు నేరుగా ఓ ఎన్ జి సికి సంబంధించిన డెహ్రాడూన్ కేంద్రానికి వెళ్తాయి అక్కడ ఈ సర్వే ఫలితాలను విశ్లేషిస్తారు ఇంకా పూర్తి సమా చారం తెలియాల్సి ఉంది క్రూడ్ ఆయిల్ సహజవాయువు నిక్షేపాలు కనుగొన్నట్లయితే ఈ ప్రాం తం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుందని ప్రజలు భావిస్తున్నారు.

# బోర్, కొత్త మోటార్‌ను ఏర్పాటు



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో శివాలయం నందు నూతన పంచాయతీ నిధులు నుండి బోర్, కొత్త మోటార్ ను ఏర్పాటు చేసిన సర్పంచ్ బండి నాగేంద్ర పంచాయతీలో అతి పురాతన దేవాలయం నందు పంచాయతీ నిధులు నుండి నూతన బోర్ కొత్త మోటార్‌ను వేయడం జరిగింది. పురాతన దేవాలయం ఆధునికరణ చేయు సందర్బంగా నీటి వసతి కొరకు బోర్ వెయ్యడం జరిగింది. నూతన బోర్ నందు మంచి నీరు బాగా పడిందని గ్రామ పంచాయతీ లోని ప్రజలు ఆదిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు అందరు సంతోషం వక్తం చేశారు. ఇందులో పార్టీలకు అతీతంగా అందరు పాల్గొన్నారు. ఇలాగే శివాలయం నిర్మాణం కావాలని అందరు కోరుకున్నారు.

# స్వర్ణకలశం ఉగాది పురస్కారం అందుకున్న జర్నలిస్టు సూరిబాబు



కడప, మేజర్‌న్యూస్ : సీనియర్ పాత్రికేయులు సూరిబాబు స్వర్ణ కలశం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పురస్కారం అందుకున్నారు. సోమవారం హైదరాబాదులోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ బూర్గుల మధుసూదన్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. సూరిబాబు 29 సంవత్సరాలుగా పలుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 25 సంవత్సరాలుగా జర్నలిజంలో రాణిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖన, టాలెంట్, సంగీత, నృత్య పోటీలు నిర్వహించి ప్రశంసాపత్రాలు అందజేసి ప్రోత్సహించారు. ఎంతోమంది కవులను, కళాకారులను సత్కరించారు. హైదరాబాద్ రవీంద్ర భారతి, చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నాలుగుసార్లు, కడప జిల్లా కళాకారులతో మువ్వల సందడి పేరిట నృత్య కార్యక్రమాన్ని నిర్వహించి పలు అవార్డులు, సత్కారాలు అందుకున్నారు. ఒకే వేదికపై 76 మంది చేనేత కార్మికులను ఘనంగా సత్కరించారు. జర్నలిజం ఔన్నత్యం తెలిపే విధంగా, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిబింబించే విధంగా పాటలు రాసి వీడియో ఆల్బమ్స్ కూడా విడుదల చేశారు. శ్రీ చౌడేశ్వరి మాత పై రూపొందించిన 'అమ్మ చూడమ్మ' వీడియో ఆల్బమ్ పాటను కూడా 14న ప్రెస్ క్లబ్ లో జరిగే కార్యక్రమంలో ఆవిష్కరించనున్నారు.

# భూ తగాదా ఘర్షణ

(మొదటి పేజీ తరువాయి)

పెసల శివారెడ్డి పెసల ఆదిలక్ష్మి అనువారు ఒక వర్గంలో గాయపడగా మరో వర్గం లో పెసల జయరాం రెడ్డి ప్రసన్న సాంబశివారెడ్డి పెసల మల్లికార్జునరెడ్డి పెసల వెంకటలక్ష్మి అనువారికి తీవ్ర రక్త గాయాలు కింద పడిపోయినారు ఈ దాడిలో ఇరు వర్గాలకు చెందిన ఐదు మోటర్ సైకిల్ కాల్చి చేయడం జరిగింది. గాయపడిన వారిని 108 అంబులెన్స్ లో పొద్దుటూరుకి తరలిస్తూ ఉండగా పెసల నారాయణరెడ్డి తండ్రి పెద్ద మల్లారెడ్డి వయసు 61 సంవత్సరాలు చనిపోవడం జరిగింది. మరో వర్గం లో గాయపడిన జయరాంరెడ్డి వారిని అంబులెన్స్ లో కనపరచుకు తరలించారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై పోలీసులు చేరుకొని అదుపులోకి తీసుకున్నారు . పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# పాఠశాలలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

**ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పాఠశాల కళాశాలలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి వాటిని నిర్వీర్యం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్ చేశారు కనీస మౌలిక వసతులు లేకుండా ధనార్జన ధ్యేయంగా పాఠశాల కళాశాల నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు ఉండటం లేదు అన్నారు రాబోయే రోజుల్లో చిన్న చిన్నగా ప్రభుత్వ విద్య కనుమరుగైపోయే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు వీటిని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు పాఠశాల కళాశాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విద్యా రంగ సంస్థల బలోపేతానికి మరింత దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

**దివ్య సుగుణాల పరిమళభరిత సారమే రంజాన్**


**ప్రార్థనల్లో సందేశం ఇచ్చిన మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వ్యాప్తంగా ఈద్-ఉల్-ఫితర్ అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దైవభక్తి, శాంతి సమైక్యతకు, సోదర స్నేహ భావాలు, దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమలించేలా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకను జరుపుకున్నారు. కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ లోని అమీనియా ఈద్గాలో పెద్దదర్గా పీఠాధిపతులు హజరత్ సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ బాషా హాజరయ్యారు. రంజాన్ ప్రార్థనలు ముగిసిన అనంతరం మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ.. తెలిసో తెలియకో ఏడాదిపాటు చేసిన తప్పు లను సమూలంగా కడిగేసే అవకాశం పవిత్రమైన రంజాన్ మాసంలో లభిస్తుందన్నారు. ఈ సృష్టి ధనదాన్యాలు, ఇతర సౌకర్యాలు అన్నీ దైవం ఇచ్చేనవేనని.. భూమిపై మనదంటూ ఏమీ ఉండదని, కానీ మనిషి అజ్ఞానంతో అన్నీ తానే సాధించినట్లు భ్రమ పడుతున్నాడని.. వాటిలో ఏ ఒక్కటి తిరిగి తీసుకు వెళ్లలేదని తెలుసుకోవాలన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కులమతాలకు అతీతంగా జిల్లాలో, అటు రాష్ట్రంలో దేశంలో, హిందూ, ముస్లింలు, క్రైస్తవులు కలిసి ఇఫ్తార్ విందుల్లో పాల్గొనడం జరిగిందన్నారు. అల్లా ఆజ్ఞ ప్రకారం ప్రతి ఒక్కరూ తన సంపాదనలో రెండున్నర శాతం జకాత్ రూపంలో పేదలకు ఖర్చు చేయడం ఈ రంజాన్ మాసంలో చేసే పవిత్ర పుణ్యకార్యం అన్నారు. అందుకే ప్రతి మనిషి తనకు ఉన్నంతలో తోటి మనిషికి సాయం అందించే స్వభావాన్ని అలవర్చుకోవాని ఎస్.బి.అంజాద్ భాష ప్రజలకు సందేశానిచ్చారు. ప్రపంచమంతటా శాంతియుతంగా ఉండేలా ఆ అల్లాహ్ కృప యావత్ ప్రాణికీ అందాలని.. దేశం, రాష్ట్రం, జిల్లా సుభిక్షంగా ఉండాలని కోరారు. ముస్లిం సోదరుల ఆత్మీయ అలింగనాలు.. కాగా.. సంతోషం నిండిన వదనాలు, చిరునవ్వుల పలకరింపులు.. మనసును ఉల్లాస పరిచే అత్తరు పరిమళాలు ముస్లిం సోదరుల మధ్య పండుగ వాతావరణాన్ని మరింత రెట్టింపు చేశాయి. ఆత్మీయతను పెంచే అలింగన దృశ్యాలు సోదర, స్నేహ భావానికి ప్రతీకలుగా దర్శనమిచ్చాయి. ఈ కార్యక్రమంలో మత గురువులు (మౌల్వి) ముష్టి న్యామతుల్లా సాహెబ్, దర్గా అమీర్, సీనియర్ నాయకులు సుభాన్ బాషా, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, మహమ్మద్ రఫీ, వివిధ పార్టీల నాయకులు నజీర్ అహ్మద్,అమీర్ బాబు, సంఘ సేవకులు సలావుద్దీన్, గులాం తారీక్,డాక్టర్ అస్గర్ అలీ,మాస్టర్ అహ్మద్, బన్న ఇతర మైనారిటీ, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు హాజరయ్యారు.

# పాండు సేవలు ఎంతో విలువైనవి

**ఎంఇవోలు మస్తాన్‌వలి,నిర్మల**



**కలసపాడు, మేజర్‌న్యూస్:** సుధీర్ఘ కాలం పాటు ఎస్జీటిగా, పిఎస్‌హెచ్‌యంగా కలసపాడు మండలంలో ఉపాధ్యాయుడుగా కె.పాండు చేసిన సేవలు ఎనలేనివని కలసపాడు ఎంఇవో ఎస్.మస్తాన్ వలి, కాశినాయన ఎంఇవో ఓ.నిర్మల పేర్కొన్నారు. మండలంలోని పుల్లారెడ్డిపల్లెలో పిఎస్ హెచ్‌యంగా పనిచేస్తూ నిన్నటిరోజు పదవీవిరమణ చెందిన కె.పాండు సన్మానకార్యక్రమంను సోమవారం కలసపాడులోని ఎంపిపి స్కూలు నందు మండల ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇవోలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అటువంటి అవకాశం దొరకడం అదృష్టంగా భావించాలన్నారు.పాండు పని చేసిన పాఠశాలలలో బోధనాపరంగానే కాక,పాఠశాల అభివృద్ధి విషయంలో ఆయన చేసిన కృషి కొనియాడదగినదన్నారు. సమయపాలన పాటించడంలో మండలంలో ఆయనకు ఒక ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. ఉపాధ్యాయుడుగానే కాక ఎస్టీయు సంఘంలో నిబద్ధత గల నాయకునిగా పేరొంది ఉపాధ్యాయలోకానికి అభిమానధనుడయ్యారన్నారు. ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ పాండు ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయులకు తలలో నాలుకలాంటివాడన్నారు. ఎక్కడ పనిచేసినా ఆగ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులతో,గ్రామ ప్రజలతో మమేకమై పనిచేస్తారన్నారు.అనారోగ్య పరిస్థితులలో సైతం తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడానికి వెనుకాడలేదన్నారు.పదవీవిరమణ తరువాత సమాజసేవకు కొంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం పాండు దంపతులను మండలంలోని ఎస్టీయు,యుటీఎఫ్, ఎపిటిఎఫ్ ఉపాధ్యాయసంఘ నాయకులు వెంకటరెడ్డి, బాలజోజి, క్రిష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎస్టీయు రాష్ట్ర, జిల్లా,రీజియన్,మండల నాయకులు మరియు ఉపాధ్యాయులు, బంధుమిత్రులు శాలువాలు, పూలమాలలు, బహుమతులతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం,రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, జడ్పీహెచ్ఎస్ ఇ.రామాపురం హెచ్‌యం కమాల్, జిల్లాకార్యవర్గసభ్యులు శేఖర్‌బాబు, పులా ్లరెడ్డి, సత్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరాస్వామి, నాగేంద్రరావు, ఎస్టీయు కార్యకర్తలు, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల, బి.మఠం మండలాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభిచారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**చలివేంద్రం ప్రారంభించిన శాసనసభ్యుడు పుత్త. కృష్ణ చైతన్య రెడ్డి**




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం నగర పంచాయతీ ఆర్ఎస్ రోడ్డు నందు అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. విజయ బాబు ట్రస్ట్ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలను ఏర్పాటు చేసే మంచిదన్నారు. చలివేంద్ర ఏర్పాటు చేయడం వలన ఆటో పాదచారులకు అందరికీ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు వేసవికాలం దృష్టిలో పెట్టు కొని ఎండలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఎక్కడ ఏదైనా అత్యవసర పరి స్థితి ఉంటే తప్ప బయటికి రావాలి. ప్రజలకె కాకుండా అటవీ ప్రాంతాలలో గ్రామా నికి వెలపల నీటి సౌకర్యం కల్పిస్తే మూగజీవాలకు దాహార్తిని తీర్చేందుకు ఉపయోగ పడతాయన్నారు అలాగే అభి చారిటబుల్ ట్రస్ట్ చేసే సేవలు అభినందనీయమని ఇలాగే ఇంకా మంచి మంచి సేవలు చేయాలని ఆయన అన్నారు. ట్రస్ట్ సభ్యులు రవి,చంద్ర ,రాము, అభి . పాల్గొన్నారు అలాగే ఈ కార్యక్రమంలో యువ నాయకులు సాయి నరసింహారెడ్డి,వాసుదేవ రెడ్డి, రాఘవరెడ్డి, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, పల్లె రామ సుబ్బారెడ్డి, జంపాల నరసింహారెడ్డి, నగర టిడిపి నాయకులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినం



## ఈద్గాలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దైవభక్తి, శాంతి సమైక్యతకు, సోదర స్నేహ భావాలు, దాన ధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సాంమైన ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ పర్వదినం) ను సోమవారం పట్టణంలోని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భం గా స్థానిక కొర్రపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఖాజీ ఇనాయతుల్లా మాట్లాడుతూ తెలిసో తెలియకో ఏడాదిపాటు చేసిన తప్పు లను సమూలంగా కడిగేసే అవకాశం పవిత్రమైన రంజాన్ మాసంలో లభిస్తుందన్నారు. ఈ సృష్టి ధనదాన్యాలు, ఇతర సౌకర్యాలు అన్నీ దైవం ఇచ్చేనవేనని భూమిపై మనదంటూ ఏమీ ఉండదని, కానీ మనిషి అజ్ఞానంతో అన్నీ తానే సాధించినట్లు భ్రమ పడుతున్నాడని వాటిలో ఏ ఒక్కటి తిరిగి తీసుకు వెళ్లలేడని తెలుసుకోవాలన్నారు. ప్రతి మనిషి తనకు ఉన్నంతలో తోటి మనిషికి సాయం అందించే స్వభావాన్ని అలవర్చుకోవాని ప్రపంచమంతటా శాంతియుతంగా ఉండేలా ఆ అల్లాహ్ కృప యావత్ ప్రాణికీ అందాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకొని, బంధు మిత్రులతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కమలాపురం నియోజకవర్గ రైతుల కడుపు కొట్టిన కూటమి ప్రభుత్వం

### తెలుగునాడు ప్రజా సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు వైసీపీ రాష్ట్ర నాయకుడు సత్య సాయినాథ్ శర్మ ఆగ్రహం

**కమలాపురం, మేజర్‌న్యూస్:** తీవ్ర కరవు పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న కమలాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం రైతులు కడుపు కొట్టినట్టేనని తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు వైసీపీ రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. కమలాపురం నియోజకవర్గంలోని కమలాపురం వల్లూరు, పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె,వీరపనాయుని పల్లి, చెన్నూరు, మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం చాలా విచారకరమన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఒక మండలం కూడా లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. కమలాపురం నియోజకవర్గంలో వర్షాధార పంటల మీద రైతులు భారీగా ఆధారపడ్డారని రైతులు సాగు చేసిన పంటలకు కనీసం పెట్టుబడి మైన కూడా దిగుబడి రాక భూములను చూసి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్న పాలకులకు కనికరం లేకపోవడం చూస్తుంటే రైతాంగం పట్ల ఈ ప్రభుత్వానికి పాలకులకు ఏమాత్రం శ్రద్ధ ఉండడం లేదన్నారు. కడప జిల్లాలో పది మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించడం కూడా చాలా విడ్డూరంగా ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా 51 మండలాలలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు విలయతాండవం చేస్తున్నప్పటికీ కేవలం పది మండలాలనే కరువు ప్రాంతంగా గుర్తించడం గమనిస్తే రైతుల ఓట్లతో అందలమెక్కిన నాయకులు రైతాంగ సమస్యల పట్ల ఏమాత్రం శ్రద్ధ వహించలేదన్న విషయం అర్థమవుతోందన్నారు. నీటిపారుదల సౌకర్యం ఉన్న దువ్వూరు మైదుకూరు, ఖాజీపేట, చాపాడు మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించిన అధికారులు, పూర్తి కరువుతో అలమటించిపోతున్న కమలాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం గమనిస్తే అధికారులకు సైతం కమలాపురం నియోజకవర్గం



పై చిన్న చూపు ఉన్నట్లు అర్థమవుతోందన్నారు. కమలాపురం నియోజకవర్గంలో డెబ్భై శాతం పైగా రైతాంగం వర్షాధార వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి వారందరికీ కరువు ప్రాంతంగా ప్రకటించి ఉంటే కొంతవరకైనా ప్రభుత్వం నుంచి సహాయం అందేదన్నారు. కమలాపురాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డితో నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నరేన్ రెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వానికి తక్షణమే తాము వినతి పత్రం పంపిస్తామని వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దుకొని కమలాపురం నియోజకవర్గం లోని ఆరు మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలని సాయినాథ్ శర్మ డిమాండ్ చేశారు

# మాజీ సర్పంచ్ పెదనపాటి నారాయణ కన్నీటి పర్యంతంతో

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లేఖ

**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలం కలమల్ల గ్రామంలో 2013లో మండలంలో అతిపెద్ద పంచాయతీలో ఒకటైన కలమళ్ళ గ్రామం లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజారిటీ తో గెలిచారు కానీ అప్పటి వరకు బాగానే ఉంది గ్రామపంచాయతీ సర్పంచ్ ఎస్సీ రిజర్వుడు కావడంతో మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన దళితుడు పోటీ చేశారు. అతనికి ఆర్థిక స్తోమత లేనందున పెట్టుబడి అగ్రకులాల వారు పెట్టడంతో నారాయణ కేవలం ఉత్సవ విగ్రహంలా నిలబడిపోయారు ఆయన కాలమంతా గ్రామంలో అభివృద్ధి తో పాటు ప్రజలకు మంచి సేవ అందించడం జరిగింది కానీ పదవి కాలం టైం అయిపోయిన తర్వాత చిల్లి గవ్వ కూడా డబ్బులు సంపాదించుకోలేదు నిజాయితీతో పని చేశారు సర్పంచ్ నారాయణ ప్రస్తుతం పరిస్థితి చాలా దీనంగా తయారైంది కుటుంబాన్ని పోషించుకోలేక ఆర్థిక స్తోమత సరిగా పోవడం తో రాజకీయాల్లో యాక్టివ్ లేరు రాజకీయ నాయకులు డబ్బున్న వారినీ అక్కున చేర్చుకోవడంతో నారాయణ పరిస్థితి దీనస్థితిగా ఉంది కలమళ్ళలో ఈనెల 30..వ తేది పెద్దమ్మ జాతర జరిగింది ఆ జాతర లో కులవృత్తిగా ఉన్న తప్పేట కొట్టు కుంటూ ఊర్లో తిరుగుతూ ఉంటే ప్రజల వారిని చూసి ఆశ్చర్యనికి గురయ్యారు ప్రజల కు సర్పంచ్ గా వున్నా సమయం లో అందుబాటులో ఉండేవారు మంచి వేక్తి అని బాధపడ్డారు వారికి ప్రభుత్వం ఏదో ఒక రూపంలో



ఆదుకోవాలని బలహీన వర్గాల సర్పంచుల పరిస్థితి దీన స్థితిలో ఉండడం చాలా బాధాకరమని ప్రజలు చర్చించుకుంటున్నారు కూటమి ప్రభుత్వం స్పందించి నారాయణకు ఆర్థిక సాయం అందించవలసిందిగా కలమల్ల ప్రజలు కోరుకుంటున్నారు


# కారు ద్విచక్ర వాహనం ఢీ

### ద్విచక్ర వాహనదారుడికి గాయాలు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గోటూరు తోలగంగనపల్లి మధ్యలో ఉన్న ఆయిల్ మిల్లు దగ్గర జాతీయ రహదారిలో సోమవారం కారు ద్విచక్ర వాహనం ప్రమాదశాత్తు డి కొట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది, కడప వైపు నుంచి కమలాపురం వైపుకు వస్తున్న కర్ణాటక కు సంబంధించిన కారు, వల్లూరు నుంచి కడప వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో ద్విచక్ర వాహనంలో ఉన్న యువకుడికి తలకు బలమైన గాయాలు తగలడంతో స్థానికంగా ఉన్నవారు 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు, విషయం తెలుసుకున్న వల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు..

# లింగారెడ్డి పల్లెలో ముగిసిన బాలింతమ్మ తిరుణాల



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామంలో బాలింతమ్మ తిరుణాలలో ఘనంగా వేసిందని గ్రామ పెద్ద మరియు కమిటీ పెద్దలు బోయిళ్ళ పెద్ద ఓబుల్ రెడ్డి అన్నారు. అన్నదాన కార్యక్రమం, బండ పందెం ,చెక్కభజన కోలాటాల తో వీనుల విందుగా జరిగింది. గెలుపొందిన వృషభ రాశి లకు ప్రథమ బహుమతి బలిపురం గ్రామానికి చెందిన ఎద్దులు 50 వేల రూపాయలు కైవసం చేసుకున్నాయి. ద్వితీయ బహుమతి జిల్లే ల్ల నాగిరెడ్డి 30 వేల రూపాయలు కైవసం చేసుకున్నాయి. తృతీయ20,000 వేల రూపాయలు, నాలుగో బహుమతి10,000 రూపాయలు కమిటీల పెద్దల చేత అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసులు, మరి ఆలయ కమిటీ పెద్దలు, పాల్గొన్నారు. ఉగాది పండగ శుభ సందర్భంగా గ్రామంలో పురవీధుల గుండా, బాలింతమ్మ తల్లిని ఊరేగింపు చేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో రాష్ట్ర వార్డు గ్రహీత ఎస్. భజన పుల్లయ్య మరియు లింగారెడ్డి పల్లె మురళీకృష్ణ కోలాట బృందంచే చక్కటి సాంస్కృతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# కమలాపురంలో ముగ్గురు యువకులకు కత్తిపోట్లు



**కమలాపురం, మేజర్‌న్యూస్:** కమలాపురం రైల్వే గేటు వద్ద గల అక్సా నగర్ లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ ముగ్గురికి తీవ్ర గాయాలు. ఒకరి పరిస్థితి విషమం. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు. క్షతగాత్రులు సోహెల్ (15). రియాజ్ (20). శావాజ్(27) గా గుర్తించారు. షోహెల్ పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్ 108 లో తరలింపు. పరారీలో కత్తితో పొడిచిన నిందితుడు సల్మాన్. అక్షా నగర్ వీధిలో యువకులు ద్విచక్ర వాహనాలలో స్పీడుగా వెళ్తున్నారని సల్మాన్‌ను మందలించినందుకు బాకులు, కత్తులతో దాడి. ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విచారిస్తున్న పోలీసులు.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై నిజాలు నిగ్గు తేల్చాలి

### క్రైస్తవ సంఘాల మత గురువులు




**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** మత భోధకులు పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని స్థానిక క్రైస్తవ సంఘాల మత గురువులు ,క్రైస్తవులు కోరారు. సోమవారం స్థానిక సిఎస్ఐ, సిఎస్ఐ (ఎస్పీజి), మన్నా, ఆర్ సిఎం, హెబ్రోన్ చర్చిల ఆధ్వర్యంలో ఎల్ఎమ్ కాంపౌండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేశారు.అనంతరం మానవాహారంగా ఏర్పడ్డారు. అనంతరం ప్రవీణ్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని సంఘాల మత గురువులు రెవరెండ్ ప్రసన్న సంతోష్ కుమార్,రెవరెండ్ జెడి వినయ్ కుమార్,పాస్టర్ ప్రభాకర్,ఫాదర్ మరిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ర్యాలీకి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ క్రైస్తవులకు సంఘీభావం తెలిపారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి ఘటనలో నిష్పక్షపాతంగా నిజాలు నిగ్గు తేల్చాలన్నారు.పాస్టర్ ప్రవీణ్ కుమార్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య సంఘీభావం తెలియజేస్తుందన్నారు. కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు, సిస్టర్లు పాల్గొన్నారు.

# వేసవి కాలం... జాగ్రత్తలు తప్పనిసరి...

## ఆరోగ్యంపై శ్రద్ధ చూపాల్సిన తరుణం ... ఆదమరిస్తే అంతే సంగతులు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వేసవి కాలం... జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని..., ఆరోగ్యంపై శ్రద్ధ చూపాల్సిన తరుణం ఆసన్నమైందని, ఆదమరిస్తే అంతే సంగతులని వైద్యులు చెబుతున్నారు. మరి ఆ జాగ్రత్తలేవో తెలుసుకుందాం..

మార్చిలోనే ఎండలు మండి పోతున్నాయి. ఇక ఏప్రిల్, మే నెలలో ఎంత తీవ్రంగా ఉంటాయో అంచనా వేయవచ్చు. వేసవి వచ్చిందంటే ఆరోగ్యం పై చాలా ప్రభావం పడుతుంది. ఎండలో తిరిగేవారు వడదెబ్బ బారిన పడవచ్చు. అలాగే ఎంతోమంది ఆకలిని కోల్పోవడం, శక్తిని కోల్పోయి బలహీనంగా మారడం వంటివి జరుగుతూ ఉంటాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వారు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయకూడని పనుల గురించి సూచించారు. వీటిని అందరూ పాటిస్తే వేసవి నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ముఖ్యంగా పగటిపూట ఇంట్లోనే ఉండాలని, మధ్యాహ్నం 12 గురించి మూడు గంటల మధ్య నేరుగా సూర్య రశ్మి తగలకుండా చూసుకోవాలని వారు సూచిస్తున్నారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించిన ఆరోగ్య శాఖ, ఇవి పాటిస్తే వడదెబ్బ కొట్టదు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించిన ఆరోగ్య శాఖ, ఇవి పాటిస్తే వడదెబ్బ కొట్టదు

**హైడ్రేటెడ్‌గా...**

వేసవిలో ఘనాహారం కన్నా ద్రవాహారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. రోజంతా ప్రతి గంట ఎంతో కొంత నీరు త్రాగుతూనే ఉండాలి. ఆయుర్వేదంలో కూడా ప్రతిరోజు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీటిని తాగమని చెబుతోంది. నీటిలో కీరాదోస, నిమ్మకాయ, పుదీనా ఆకులు కూడా వేసుకొని నానబెట్టి ఆ నీటిని తాగితే ఎంతో మంచిది. శరీరం హైడ్రేటెడ్ గా ఉండి డిహైడ్రేషన్ బారిన త్వరగా పడరు.

**ఉప్పు పానీయాలు**

మన శరీరంలో ఉప్పు, చక్కెర సమతుల్యంగా ఉండాలి. చెమట కారణంగా ఉప్పు అధికంగా బయటికి పోతుంది. అందుకే వేసవిలో నిమ్మకాయ నీటిలో కాస్త ఉప్పు కలుపుకొని తాగడం ముఖ్యం. అలాగే మజ్జిగలో కూడా ఉప్పు కలుపుకొని తాగితే ఎంతో మంచిది. పండ్ల రసాలు తాగేటప్పుడు కూడా పంచదారకు బదులు కొంచెం ఉప్పు కలుపుకుంటే మేలు. పండ్లలో ఉన్న చక్కెర, కలిపిన ఉప్పు రెండు శరీరానికి అందుతాయి. ఓఆర్ఎస్ ని కూడా ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలి. ఏమాత్రం నాలుక తడారి పోయినట్టు అనిపించినా, నీరసంగా అనిపించినా వెంటనే ఓఆర్ఎస్ ను నీటిలో కలుపుకొని తాగడం ముఖ్యం.

**తాజా పండ్లు**

వేసవికాలంలో నారింజ, పుచ్చకాయ, నిమ్మకాయ, మామిడి, కీరా దోస వంటి అధిక నీటి కంటెంట్ ఉన్న పండ్లను తినాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచిస్తుంది.

**ఆ డ్రింక్స్ వద్దు**

ఈ కాఫీలాంటి పానీయాలు తాగే అలవాటు ఉంటే తీవ్రమైన వేసవిలో ఆ రెండింటిని మానుకోవడం ముఖ్యం. అలాగే ఆల్కహాల్, కూల్ డ్రింక్స్ కూడా తాగడం మానేయాలి. వీటిలో అధిక మొత్తంలో చక్కెర, కెఫీన్ వంటివి ఉంటాయి. ఇవి శరీరంలోని ద్రవాలను బయటికి పోయేలా చేస్తాయి. దీనివల్ల శరీరం త్వరగా డిహైడ్రేషన్ బారిన పడుతుంది.

**నో ప్రోటీన్**

అధ్యయనాలు చెబుతున్న ప్రకారం అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. కాబట్టి వేసవిలో అధిక ప్రోటీన్ ఉండే ఆహారాలను దూరం పెట్టాలి. సాధారణంగానే ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. కాబట్టి తాజా కూరగాయలతో వండిన ఆహారాలు తినడం మంచిది.

**మిగిలిపోయినవి వద్దు...** రాత్రి మిగిలిపోయిన అన్నం, కూరలు ఉదయం లేచి తినడం వంటివి చేయకూడదు. పాత ఆహారాలు తినడం మానుకోవాలి. ఎందుకంటే వాతావరణంలో వేడి పెరిగినప్పుడు ఆహారాల్లో త్వరగా బ్యాక్టీరియా అభివృద్ధి చెందుతుంది. దీని తీసుకోవడం వల్ల పొట్టలో ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు వస్తాయి.

**వేసవిలో పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

వేసవి కాలం వచ్చిందంటే తల్లుల బాధ్యత రెట్టింపవుతుంది. వేడి కారణంగా పిల్లలకు ఏ సమస్య వస్తుందో, వాళ్లని ఎలా కాపాడుకోవాలో అనే టెన్షన్ పెరుగుతుంది. నిజానికి అంత టెన్షన్ పడాల్సిన పని లేదు. వేసవి వస్తోందనగానే పిల్లల సంరక్షణ విషయంలో ఏమేం చేయాలనేది ప్లాన్ చేసేసుకోవాలి. అప్పుడు ఏ సమస్యా ఉండదు. ఒకవేళ మీరు అలా ప్లాన్ చేసుకుని ఉండకపోతే ఇప్పుడైనా ఈ జాగ్రత్తలు తీసుకోండి. వేసవిలో పిల్లలకు వచ్చే మొట్టమొదటి సమస్య డీ హైడ్రేషన్. అందుకే ప్రతి పావుగంటకో సారి కాసిన్ని నీళ్లు పట్టించండి. వాళ్లు తాగనని మొరాయించినా సరే.. ఎలాగో బుజ్జగించి పట్టించండి తప్ప వదిలిపెట్టకండి. అలాగే చక్కని పోషకాహారం అందించడం కూడా అవసరం. రోజుకు కనీసం రెండు మూడు గ్లాసుల పాలు పట్టించండి. వీలైనంత ఎక్కువగా పండ్లు వాళ్ల కడుపులోకి వెళ్లేలా చూడండి. పిల్లలు ఫ్రూట్స్ తినడానికి ఓ పట్టాన ఇష్టపడరు. కాబట్టి ఏ జ్యూస్ రూపంలోనో, స్వీట్ రూపంలోనో ఇవ్వడానికి ట్రై చేయండి. గోధుమలు, రాగులు, బాదం, జీడిపప్పు, సోయా గింజల్ని వేయించి పిండి పట్టించండి. దీనితో జావ కాసి పట్టిస్తే బలం వస్తుంది. కూరగాయల్ని కూడా అన్నంతో కలిపి ఉడికించి పెట్టేయండి.







వేడికి తట్టుకోలేక పిల్లలు ఐస్‌లు, ఐస్ క్రీముల కోసం గొడవ చేస్తుంటారు. చల్లటి నీళ్లు తాగేస్తుంటారు. అది చాలా ప్రమాదం. వాళ్లకు గొంతుకు సంబంధించిన ఇన్ఫెక్షన్లు వచ్చేస్తాయి. టాన్సిల్స్ సమస్య వచ్చే అవకాశం ఉంది. ఓవర్ హీట్ చేసి జలుబు, జ్వరం వంటివి కూడా రావొచ్చు. అందుకే పిల్లలు అతి చల్లటివి ఎక్కువ ఇవ్వకండి. ఇక వేసవిలో పిల్లలకు స్కిన్ ప్రాబ్లెమ్స్ కూడా వస్తాయి. అందుకే వాళ్లకి వేసే దుస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. నైలాన్, సిల్క్ వంటివి వేయకుండా వదులైన కాటన్ దుస్తులే వేయాలి. చెమటతో దుస్తులు తడిచిపోతే వెంటనే మార్చేయాలి. ముఖ్యంగా లో దుస్తులు, డైపర్లు వీలైనన్ని ఎక్కువసార్లు మార్చాలి. అప్పుడప్పుడూ చల్లని నీటితో ముఖం కడుగుతూ ఉండాలి. అయితే స్నానం మాత్రం మరీ చల్లని నీటితో చేయించకండి. లేదంటే ఒళ్లు పేలటం వంటి సమస్యలు రావొచ్చు. అలాగే విటమిన్ లోపాల కారణంగా అలర్జీలు వస్తాయి. అందుకే విటమిన్లు పుష్కలంగా లభించే ఆహారాన్ని ఇవ్వాలి. ఆటల పేరుతో పిల్లలు బాగా అలసిపోతూ ఉంటారు. నీరసించి పోతారు. ఇండోర్ గేమ్స్ ఆడించండి. పెయింటింగ్, టాయ్ మేకింగ్ లాంటివేమైనా చేయించండి.

---



# ఆత్మీయ విందులో టిడిపి మండల ఇన్చార్జి తాళ్లపల్లి మహేశ్వర్ రెడ్డి

చక్రాయపేట మేజర్ న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి శ్రీ తాళ్లపల్లి మహేశ్వర్ రెడ్డి సోమవారం మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ఉన్న నాయకులు కార్యకర్తల ఆహ్వానం మేరకు మండల పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన కొండప్పగారిపల్లి శివరామ్ రెడ్డి మరియు మహేశ్వరారెడ్డి, కుమారుకల్వలో కరిముల్ల రంజాన్ సందర్భంగా చేరువుకొంపల్లిలో ఎద్దుల చంద్ర, అవులొల్లపల్లీలో గంగిరెడ్డి, నారపురెడ్డిగారిపల్లీలో బయారెడ్డి, చీలేకంపల్లిలో రామంజులారెడ్డి, దేవరగుట్టపల్లిలో వెంకటేశ్వర్లు (టింకులు), కొప్పులవండ్ల పల్లిలో %దీ%.తులసి ఏర్పాటుచేసిన విందులో పాల్గొని ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి ఆనందంగా గడిపారు. ఈయన వెంట నెర్సుపల్లి మాజీ సర్పంచ్ సానే సుబ్బరామయ్య, బాలే రామంజులరెడ్డి, ఎద్దుల చంద్ర, రామంజులరెడ్డి, మునిరెడ్డి, బసిరెడ్డి, సానే రాహుల్, అమరనాథ్, గణేష్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్ కుటుంబంతోనే సంక్షేమం, అభివృద్ధి

## వైస్సార్సీపీ మండల కన్వీనర్ కల్లూరు చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

వేంపల్లె, మేజర్ న్యూస్: వైయస్ కుటుంబంతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ బాషా, సర్పంచ్ శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కటిక చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక గండి రోడ్డులో ఉన్న వైఎస్సార్సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో పులివెందుల నియోజక వర్గ వ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ కింద వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు సుమారు రూ480 కోట్ల రూపాయలు మంజూరు చేయించి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. దాదాపు 90 శాతం పనులు చేపట్టిందని ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం 10 శాతం పనులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. అంతేకాకుండా వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు వేంపల్లి మండలంలో వేసవి కాలం ముందస్తు జాగ్రత్తగా గ్రామపంచాయతీలో 13 త్రాగునీటి బోర్లు వేయించారని చెప్పారు. అవి ప్రస్తుతం పనిచేస్తున్నాయని... అవే లేకపోతే వేంపల్లిలో త్రాగునీటికి కరువయ్యేదని తెలిపారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఆయా బోర్లలో నీటిమట్టం తగ్గిపోవడంతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మూడు బోర్లు వేసి ఏదో చేశామని సంకలు గుద్దుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే కరువే అన్న మాట ప్రజల్లో నానుడు ఉందని అన్నారు. వేంపల్లి



గ్రామపంచాయతీలో అవినీతి ఆరోపణపై ఈవో వెంకటసుబ్బారెడ్డి సస్పెండ్ అయ్యి నెల గడుస్తున్నా ఇంతవరకు ఏ అధికారిని నియమించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆదిపత్య పోరును పక్కనపెట్టి సమర్థవంతమైన ఈవోను నియమించి ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని అన్నారు. ముఖ్యంగా వేంపల్లి లోని ఆర్టీసీ బస్టాండు ను పూర్తిస్థాయిలో ప్రారంభించడంతోపాటు రైతు బజార్ ను వినియోగంలోకి తీసుకొచ్చాం అని చెప్పుకునే పరిస్థితి కూడా కూటమి ప్రభుత్వానికి లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు ఆదినారాయణ రెడ్డి, దివాకర్ రెడ్డి, సునీల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అమృతాహారం చుక్కకూర

మనకు అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆకుకూరల్లో- చుక్కకూరకు ఒక ప్రత్యేకత ఉంది. ఇప్పుడైతే పులుపు కావాలనుకుంటే చింతపండును ఉపయోగిస్తాం. కానీ ఒకప్పుడు మన పూర్వీకులు పులుపు కోసం చుక్కకూరనే ఉపయోగించేవారు. మన ఆయుర్వేద గ్రంథాల్లో చుక్కకూరకు ఉన్న గుణగణాలను.. దాని వల్ల కలిగే లాభాలను వివరించారు. ఆ లాభాలేమిటో చూద్దాం..

- చుక్కకూరలో అనేక విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా లభిస్తాయి. దీనిని రోజూ తీసుకుంటే రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. దీనిలో కొన్ని రకాలైన రసాయనాలు ఉంటాయి. ఇవి విష దోషాల నివారణకు ఉపకరిస్తాయి.
- చుక్క కూరను ఆయుర్వేద ఔషధాల తయారీకి కూడా వినియోగిస్తారు.
- చుక్క కూర పేగులను శుభ్రపరుస్తుంది. జీర్ణక్రియను ఉత్తేజపరుస్తుంది. పచ్చకామెర్లు లాంటి వ్యాధులు వచ్చినప్పుడు కూడా చుక్కకూరను తినవచ్చు. దీనిలో క్షార గుణాలున్న ఫ్లవనాయిడ్స్, ఫాలీఫినాల్స్ ఉండటం వల్ల కడుపులో మంట కలిగించదు.
- ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది. రక్త సమృద్ధికి ఉపకరిస్తుంది.
- కూరల్లోను, పప్పుల్లోను చింతపండుకు బదులుగా చుక్కకూరను వాడుకోవచ్చు.



**చుక్కకూరతో చారు...**

చుక్కకూరతో తయారుచేసే చారు వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని క్రమం తప్పకుండా ప్రతి రోజూ తింటే జీర్ణశక్తి పెరుగుతుంది. ఏవైనా విషదోషాలు ఉంటే వాటి ప్రభావం తగ్గుతుంది. దీనిని ఎలా తయారుచేయాలో చూద్దాం..

చుక్కకూరను బాగా కడగాలి. దానిని మిక్సీలోకి వేసి బాగా తిప్పాలి. ఈ మిశ్రమాన్ని ఒక గుడ్డలో వేసి ఒడగట్టాలి. అప్పుడు వచ్చే రసాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. ఈ రసాన్ని కొద్దిగా వేడి చేసి చారుపొడి వేయాలి. ఆ తర్వాత తాళింపు పెట్టాలి. కొందరు దీనిలో అల్లం, మిరియాల పొడి కూడా వేస్తారు. దీని వల్ల చుక్కకూర చారు మరింత రుచికరంగా ఉంటుంది.

# వేసవిలో చెమటకు చెదరకుండా...

వేడి, ఉక్కపోతలకు మేకప్ చెదిరిపోవడం సహజం. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, ఎన్నిసార్లు టిష్యూతో అద్దుకున్నా ఎంతో కొంత మేకప్ అటూ ఇటూ చెదిరిపోతూనే ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే...

**ముఖం శుభ్రంగా ఉంచుకోవాలి**

ముఖాన్ని సబ్బుతో శుభ్రపరుచుకున్న తర్వాత టవల్‌తో రుద్దకుండా, సున్నితంగా అద్దుకోవాలి. తర్వాత తేలికపాటి మాయిశ్చరైజింగ్ జెల్ లేదా లోషన్‌ను పూసుకోవాలి. ఆ తర్వాత అదనపు చర్మ నూనెలు, మాయిశ్చరైజర్‌ను బ్లాటింగ్ పేపర్ అద్దుకుని తొలగించాలి.

**ప్రైమర్ వాడుకోవాలి**

మేకపకు ముఖాన్ని సిద్ధం చేసుకునేటప్పుడు మొదట ప్రైమర్ అప్లై చేయాలి. ఫేస్, ఐ ప్రైమర్‌లను వాడుకోవడం వల్ల చర్మం నునుపుగామారి, ఫౌండేషన్ పూతకు తగ్గట్టు తయారవుతుంది.

**ఫౌండేషన్ పలుచగా**

వేసవి వేడి వాతావరణంలో ఫౌండేషన్ భారీగా వేసుకుంటే అది ముద్దలుగా మారే ప్రమాదం ఉంటుంది. కాబట్టి మాయిశ్చరైజర్, ప్రైమర్ పలుచగా పూసుకున్న తర్వాత ఫౌండేషన్ కూడా వీలైనంత పలుచగా అప్లై చేసుకోవాలి.

**సెట్టింగ్ స్ప్రే**

సెట్టింగ్ స్ప్రేతో వేసుకున్న మేకప్ ముఖం మీద నిలిచి ఉంటుంది. మేకప్ పూర్తయిన తర్వాత సెట్టింగ్ స్ప్రే వాడుకుని, అది ముఖం మీదే ఆరిపోయేలా చూసుకోవాలి.

**ఫిక్సింగ్ పౌడర్**

ఈ కాలంలో కాంపాక్ట్ పౌడర్ నుంచి ట్రాన్స్‌ల్యుసెంట్ పౌడర్‌కు మారాలి. చెమట పట్టినప్పుడు కాంపాక్ట్ పౌడర్ చెక్కిళ్ల పైనుంచి కారిపోయి చారికలు ఏర్పడతాయి కాబట్టి వేసవిలో ఈ పౌడర్ వాడకం మానేయాలి.

**వాటర్‌ప్రూఫ్**

వాటర్‌ప్రూఫ్ మస్కారా, కాజల్, ఐలైనర్‌లను ఎంచుకోవాలి. సాధారణ ఉత్పత్తులతో పోల్చుకున్నప్పుడు వీటిని తొలగించడం కాస్త ఇబ్బందికరమే అయినప్పటికీ మేకప్ అంద విహీనంగా మారిపోకుండా ఉండడం కోసం వేసవిలో వాటర్‌ప్రూఫ్ సౌందర్య సాధనాలనే వాడుకోవాలి.

# 'విశ్వావసు' అంటే...

తెలుగు సంవత్సరాలలో 39వదైన 'విశ్వావసు నామ' సంవత్సరంలోకి అడుగుపెట్టాం. ఈ పేరు 'విశ్వం'వసు' అనే రెండు పదాల కలయిక. 'విశ్వం వాసయతి'... అంటే 'విశ్వానికి నివాసాన్ని కలిగించినవాడు, భగవంతుడు' అని అర్థం. "ఈ పేరు మహా విష్ణువుకు కూడా వర్తిస్తుంది. శుభకరుడైన శ్రీహరి పేరిట ఉన్న ఈ ఏడాది అందరికీ సంతోషాన్ని కలిగించి, పరస్పర ప్రేమానురాగాలను పెంపొందిస్తుంది.

**సర్వత్ర జాయతే క్షేమం సర్వ సస్య మహార్ఘతా**

**విశ్వావసౌ వరారోహే కార్పాసస్య మహార్ఘతా...**

విశ్వావసు నామ సంవత్సరంలో అందరికీ అన్నింటా క్షేమం కలుగుతుంది. పాడి పంటలు బాగుంటాయి. ప్రత్యేకించి పత్తిపంటలు బాగా పండుతాయి" అనేది పంచాంగకర్తల నిర్వచనం.

కాగా ఇది ఏకాదశ గంధర్వ గణాలలో ఒకరైన గంధర్వుడి పేరని కూడా అంటారు. ఈ పేరు వేదాలలో కూడా కనిపిస్తుంది. "అతను సంపదను ప్రసాదించేవాడు, వివాహ సమయంలో నూతన వధూవరుల మధ్య అనురాగం ఏర్పడి, అది దినదిన ప్రవర్ధమానమయ్యేలా చేసేవాడు" అని కూడా పండితులు చెబుతున్నారు.

**సంవత్సరాలకు ఆ పేర్లు ఎలా వచ్చాయి?**

సంవత్సరాల పేర్ల వెనుక ఆసక్తికరమైన పురాణగాథ ఒకటి ఉంది. ఒకసారి వైకుంఠానికి నారదుడు వచ్చి, మహా విష్ణువును దర్శించుకున్నాడు. వారి మధ్య విష్ణు లీలల ప్రస్తావన వచ్చింది. ఆ లీలలు, మాయల ప్రభావానికి ఎవరైనా లోనవుతారేమో కానీ... అవి తనపై పని చెయ్యవని నారదుడు అన్నాడు. విష్ణువు నవ్వి "సరే నారదా!" అని భూలోకంలోని ఒక అడవిలో ఉన్న సెలయేరును నారదుడికి చూపిస్తూ... "వెళ్ళి దానిలో స్నానం చెయ్యి" అని చెప్పాడు. నారదుడు ఆ సెలయేరులో స్నానం చేయగానే స్త్రీగా మారిపోయాడు. తన గతాన్ని పూర్తిగా మరచిపోయాడు. ఏదీ అర్థం కాని స్థితిలో అటూ ఇటూ తిరుగుతూ ఉండగా... వేట కోసం అడవికి వచ్చిన ఒక రాజు... స్త్రీ రూపంలో ఉన్న నారదుణ్ణి చూసి మోహించాడు. ఆమెను ఒప్పించి వివాహం చేసుకున్నాడు. వారికి అరవైమంది కుమారులు కలిగారు. వారు పెరిగి పెద్దవారయ్యాక... వేరొక రాజ్యంతో యుద్ధం సంభవించింది. ఆ యుద్ధంలో రాజు, ఆ అరవై మంది కుమారులు మరణించారు. ఇది తెలుసుకున్న రాణి (స్త్రీరూపంలో ఉన్న నారదుడు) రోదిస్తూ, మహా విష్ణువును ప్రార్థించింది. అప్పుడు విష్ణువు ప్రత్యక్షమై... "నారదా! నువ్వు ఎవరనేది నీకు ఇంకా గుర్తుకురాలేదా?" అన్నాడు. తక్షణమే నారదుడు తన పూర్వరూపంలోకి మారిపోయాడు. అతనికి జరిగినదంతా గుర్తుకు వచ్చింది. సిగ్గుతో తల వంచుకుంటూ "దేవా! నాపై ఎలాంటి లీలలు, మాయలు పని చేయవని అన్నందుకు... నాకు గొప్ప గుణపాఠం నేర్పారు. కానీ బ్రహ్మచారినైన నేను... స్త్రీగా మారి, మాతృత్వాన్ని చవి చూశాను. ఇప్పుడు ఆ కుమారుల మరణాన్ని భరించలేకపోతున్నాను. వారి జ్ఞాపకం శాశ్వతంగా నిలిచేలా చెయ్యి" అని కోరాడు. "ఆ అరవై మంది పేర్లు... అరవై సంవత్సర నామాలుగా... చిరస్థాయిగా నిలిపోతాయి" అని శ్రీహరి వరం ఇచ్చాడు. ప్రభవ నుంచి అక్షయ వరకూ... అరవై నెలలను వారి పేర్లతోనే పిలుస్తున్నారు. ఈ అరవై పూర్తయిన తరువాత... మరోసారి ప్రభవతో సంవత్సరాల చక్రం పునఃప్రారంభమవుతుంది.

**సుఖ సౌఖ్యప్రదాయకం...**

ఉగాది అనగానే గుర్తుకువచ్చేది.... ఆరు రుచుల సమ్మేళమైన పచ్చడి. దీని విశిష్టతను, ప్రధానంగా వినియోగించే పదార్థాలను 'ధర్మ సింధు' గ్రంథంలోని ఈ శ్లోకం వివరించింది.

**అబ్దాదౌ నింబకుసుమం... శర్కరామ్ల ఘృతైర్యుతమ్**

**భక్షితం పూర్వయామేస్యా... తద్వర్షం సౌఖ్యదాయకమ్**

"ఉగాదినాడు వేపపూత, బెల్లం (పంచదార), చింతపండు, నెయ్యితో కూడిన పచ్చడిని తింటే... రాబోయే సంవత్సరం సౌఖ్యదాయకంగా సాగుతుంది" అని అర్థం.

# అవగాహన పెరుగుతుంది!

ఎవరికి వారు చదువుకోవడం ఒక విధానం. అయితే, సామూహిక అధ్యయనం (గ్రూప్ స్టడీ)లో అంతకు పదింతల ప్రయోజనం ఉంటుంది. సమగ్రంగా అర్థం కావడానికి సామూహిక అధ్యయనం అనేది ఒక సానుకూల విధానం. సామూహిక అధ్యయనం లో పది మంది ఒకే చోట కూర్చున్నా ముందు తమలో తామే చదువుకుంటారు. ఒక స్థాయి అవగాహన ఏర్పడిన తర్వాత మిత్రులంతా పరస్పరం పంచుకోవడానికి సిద్ధమవుతారు. పిల్లలు ఎవరికి వారు చదువుకునేటప్పుడు తనకు అర్థమయ్యిందే నూటికి నూరు శాతం కరెక్ట్ అన్న భావనకు లోనవుతారు. సామూహిక అధ్యయనంలో అలా ఉండదు. తనకు భిన్నంగా ఎదుటి విద్యార్థికి ఎలా అర్థమయ్యిందో తెలిసిపోతుంది.

# పాదాల సమస్యలు ఇబ్బంది పెడుతుంటే ఇలా చేయండి..!

పాదాల సమస్యలు చాలా వరకూ మామూలుగా వస్తూనే ఉంటాయి. వీటిని కొద్దిగా పట్టించుకోకపోయినా నడవడానికి కూడా ఇబ్బంది పడేలా మారతాయి. పాదాలు బొబ్బలు రావడం, పగిలి మడమలు నొప్పి రావడం నుంచి ఉపశమనం పొందాలంటే చిన్న చిన్న చిట్కాలు పాటించాలి. శరీరం బరువునంతా మోసేది పాదాలే.. అంత బరువూ మోస్తూ సున్నితంగా ఉండే పాదాల ఆరోగ్యం మీద కాసింత ఎక్కువ శ్రద్ధ చూపాల్సిందే. పాదాలు నొప్పిగా ఉండటం, నడవనీయకపోవడం సర్వ సాధారణంగా అందరిలో కనిపించే సమస్య. సరైన పాదరక్షలు ఎంచుకోకపోవడం, పాదాల శుభ్రత సరిగా ఉండకపోవడం, ఎత్తైన పాదరక్షలు ఎంచుకోవడం ఇలాంటి పాదాల సమస్యల నుంచి అసౌకర్యం నుంచి ఉపశమనం పొందాలంటే ఇలా చేయండి. పాదాల సమస్యలు చాలా వరకూ మామూలుగా వస్తూనే ఉంటాయి. వీటిని కొద్దిగా పట్టించుకోకపోయినా నడవడానికి కూడా ఇబ్బంది పడేలా మారతాయి. పాదాలు బొబ్బలు రావడం, పగిలి మడమలు నొప్పి రావడం నుంచి ఉపశమనం పొందాలంటే చిన్న చిన్న చిట్కాలు పాటించాలి. పాదాలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఈ పద్ధతుల్ని ట్రై చేస్తే సరి.

# సరైన నిద్ర లేకపోతే, నిద్రమాత్రల జోలికిపోకుండా ఇలా చేయండి..!



ప్రశాంతమైన నిద్ర రోజును ఉత్సాహంగా మారుస్తుంది. రాత్రి నిద్రపోవడం కష్టంగా మారడం, తరచుగా నిద్ర నుంచి మేల్కొవడం నిద్రపోవడాన్ని కష్టంగా మారుస్తుంది. నిద్ర గురించి నిద్రమాత్రలు వాడుతుంటారు. నిద్ర సరిగా పట్టకపోవడం అనేది చిన్న సమస్య కాదు. బలవంతంగా నిద్రపోవడం మరిన్ని ఆరోగ్య సమస్యలను తెస్తుంది. ఒక్కరోజు సరిగా నిద్రలేకపోతే రోజంతా డల్‌గా అనిపిస్తుంది. నిద్రలేమి సమస్య వరుసగా ఉన్నట్లయితే మందులు కాకుండా వేరే మార్గాలను తెలుసుకుందాం.

**నిద్రలేమికి కారణమయ్యే కారణాలు దాని రకాలను బట్టి మారుతూ ఉంటుంది.**

- తాత్కాలిక నిద్రలేమి.. ఒక నెల కంటే తక్కువ ఉంటుంది.
- తీవ్రమైన నిద్రలేమి.. ఒకటి నుంచి ఆరు నెలల మధ్య ఉంటుంది.
- దీర్ఘకాలిక నిద్రలేమి.. ఆరునెలల కంటే ఎక్కువ ఉంటుంది.

**నిద్రలేమికి కారణాలు ఏమిటి?**

1. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. నిద్రలేమికి కారణం అవుతాయి.
2. సరైన నిద్ర కోసం షెడ్యూల్ వేసుకోవాలి. ఆలస్యంగా నిద్రపోవడం, దిన చర్య సరిగా ఉండకపోవడం, పగటి పూట అతిగా నిద్రపోవడం నిద్ర చక్రానికి భంగం కలిగిస్తాయి.
3. దీర్ఘకాలిక నొప్పి, ఆస్తమా, కీళ్లనొప్పులు, అలర్జీలు, జీర్ణకోశ సమస్యలు, నరాల సంబంధిత రుగ్మతలు, హార్మోన్ల అసమతుల్యత వంటివి నిద్రకు అంతరాయం కలిగిస్తాయి.
4. అలర్జీలు, ఉబ్బసం, అధిక రక్తపోటు, నిరాశ వంటి పరిస్థితులు, కొన్ని ప్రిస్క్రిప్షన్ మందులు నిద్రకు భంగం కలిగిస్తాయి.
5. కెఫిన్, నికోటిన్, ఆల్కహాల్.. వంటివి ఇందులో ఉండే ఉత్ప్రేరకాల కారణంగా నిద్ర నాణ్యతపై ప్రభావం చూపుతుంది.
6. అధిక కాంతి, విపరీతమైన ఉష్ణోగ్రతలు, షిఫ్ట్ వర్క్ వల్ల కలిగే అంతరాయం నిద్రలేమికి కారణం అవుతుంది.
7. క్రమం తప్పకుండా వ్యాయామం చేయకపోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం, పడుకునే ముందు ఎక్కువ సేపు స్క్రీన్ చూడటం, బ్లూ లైట్ విడుదల చేసే ఎలక్ట్రానిక్ పరికరాల ఉపయోగం ఇవన్నీ నిద్ర నాణ్యతపై ప్రభావం చూపుతాయి.

**నిద్రలేమికి చికిత్స..**

నిద్రపోయే ముందు గోరువెచ్చని పాలు తీసుకోవడం వంటివి నిద్రను పెంచడానికి కొన్ని సహజ మార్గాలు. సుగంధ బాత్ ఆయిల్, రూమ్ ఫ్రెషనర్లు, ఎసెన్షియల్ ఆయిల్స్ ఉపయోగించడం వల్ల రిలాక్స్‌గా అనిపించవచ్చు. ధ్యానం, ఆసనాలు చేయడం ద్వారా నిద్రను పెంచవచ్చు.

**గమనిక:** ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు పైన చెప్పిన సూచనలు పాటించాలి.

## వేంపల్లెలో నల్ల బ్యాడ్జీలతో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు



వేంపల్లె,మేజర్ న్యూస్: రంజాన్ పండుగలో భాగంగా ముస్లిం సమాజంలో శాంతి, సోదర భావాన్ని సూచిస్తూ నిర్వహించిన ఈద్ -ఉల్ -ఫితర్ ను ముస్లిం సోదరులు అందరూ భక్తి శ్రద్ధలతో ఎంతో ఉత్సాహంగా వేంపల్లెలో జరుపుకున్నారు. నెల రోజుల ఉపవాసాలు తరువాత నెలవంక కనపడడంతో రంజాన్ పండుగను సోమవారం ముస్లిం సోదరులు జరుపుకున్నారు. దీంతో వేంపల్లెలోని ఈద్గా సమీపంలో జరిగిన ఈద్ -ఉల్ -ఫితర్ ప్రత్యేక ప్రార్థనలకు కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు అంతా నల్ల బ్యాడ్జీలు చేతికి కట్టుకొని ప్రత్యేక ప్రార్థనలకు హాజరైనారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మర్కస్ మసీదు వద్ద నుండి ముస్లిం సోదరులు అందరూ ర్యాలీగా బయలు దేరి మైయిన్ బజార్ మీదుగా ఉర్దూ ఘర్ షాదీఖానా సమీపంలో ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు. అనంతరం మర్కస్ మసీదు మౌలానా హర్షద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనలు అనంతరం ప్రేమ, దయ, ఐక్యత, సామరస్యాం, సహనం సంతోషాల కలయికే రంజాన్ పండుగ లక్ష్యమని మౌలానా హర్షద్ అన్నారు. రంజాన్ మాసంలో దానం గుణం కూడ ఎక్కువగా ఉంటుందని చెప్పారు. జకాత్ పేరుతో పేదలను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని చెప్పారు.

**నల్ల బ్యాడ్జీలతో ప్రార్థనలు**

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు అందరూ నల్ల బ్యాడ్జీలు కట్టుకొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఖాజీ కరీముల్లా మాట్లాడుతూ ముస్లిం సోదరుల మనో భావాలను విఘాతం కలిగిస్తున్న వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటులో గళం ఎత్తాలని చెప్పారు. పార్లమెంటులో బిల్లు వెనక్కి తీసుకొనేంత వరకు వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు అందరూ ఐక్యత భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకొనే లాగ కేంద్రంపై ఒత్తిడి పెంచాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఉన్నామనే సంకేతాలు పంపేందుకు ఈద్-ఉల్ -ఫీతర్ ప్రత్యేక ప్రార్థనల్లో నల్ల బ్యాడ్జీలతో వచ్చినట్లు చెప్పారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు అందరూ ఒక్కరికి నోక్కరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అలాగే హిందు సోదరులు కూడ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు ఉపవాసాలు ఉండి రంజాన్ పండుగలో బంధువులు, స్నేహితుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలుపుకొని సంతోషంగా గడిపారు.

## క్రమశిక్షణ, మనోనిశ్చలత, దాణ గుణాన్ని పెంపొందించే పవిత్రమైన పండగ రంజాన్

### భక్తిశ్రద్ధలతో ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో సోమవారం జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీరామ హాల్ సమీపంలోని ఈద్గా, పార్నపల్లె రోడ్డులోని ఈద్గాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. చిన్నాపెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.నెల రోజులపాటు చేసిన కఠిన ఉపవాస దీక్షలను ముగించి పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కున్నారు. అల్లా చల్లని దీవెనలతో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమని ముస్లిం మత పెద్దలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు నిరుపేదలకు దానధర్మాలు చేశారు.

## బలిజ సంఘం నాయకులు ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి నందు శ్రీకృష్ణదేవరాయల బలిజ తెలగ కాపు అన్నదాన సత్రం , బలిజ సంఘం నాయకులు అశోక రాయల్ ఆధ్వర్యంలో నూతనంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ వీర శివ కుమార స్వాముల వారు, ఆచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ విరజానంద స్వామి చేతులమీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. వచ్చిన వారికి మినరల్ వాటర్, మజ్జిగ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా వచ్చిన మఠాధిపతులను బలిజ సంఘం నాయకులు సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో శ్రీకృష్ణదేవరా యలు 20 సంవత్సరాలు పాలించినప్పటికీ స్వర్ణ యుగంగా చరిత్రకారులు చెబుతున్నారు అప్పటి కాలంలో రతనాలు రాశులు పోసి అమ్మేవారిని ఎక్కడైతే నీటి సమస్య ఉన్నదో అక్కడ బావులు తవ్వించే వారిని ప్రజలు దాహార్తిని తీర్చే వాళ్ళని దేవాలయాలు శిథిలావస్థలో ఉన్న వాటిని జీర్ణోదరణ చేయించి ప్రకృతి అనుకూలించడంతో అత్యంత స్థాయిగా నిలిచారని శ్రీకృష్ణదేవరాయల గొప్పతనాన్ని ఆయన తెలియజేశారు. అదే బాటలో కార్యక్రమాలు చేస్తున్న దరిమిశెట్టి శ్రీనివాసులు (అశోక్ రాయల్‌ను) అభినందించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు కొక్కు రవిరాయల్ , ఆకుల శివ, కోనేటి నాగరాజు రాయల్ అంబిశెట్టి వెంకటసుబ్బయ్య (సూర్యవిలేకరి) ధరిమిశెట్టి వెంకటసుబ్బయ్య, దరిమి శెట్టి రమణయ్య, పసుపులేటి రామయ్య, కోనేటి వెంకట సుబ్బయ్య కోనేటి సుబ్బరాయుడు, సెగినేని రమణయ్య, వినోద్‌రాయల్, సూర్యనారాయణ,భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## భక్తులు ఆకట్టుకున్న బండలాగు పోటీలు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం మండలంలోని ముడుమాల గ్రామంలో శ్రీ సిద్దయ్య స్వామి మఠం నందు శ్రీ పెద్ద పీ రయ్య స్వామి వారి ఆరాధన మహొత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించినట్లు సిద్దయ్య స్వామి మఠం పీఠాధిపతి సిద్దయ్య స్వామి, శిష్యబృందం తెలిపారు. సోమవారం పెద్ద బండ లాగు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగు దేశం నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, అదిబోయిన రమణయ్య ప్రారంభించారు. అనంతరం బండలాగు పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి లక్ష రూపాయలు ముత్యాల పిచ్చి రెడ్డి జ్ఞాపకార్థం వీరి కుమారుడు జిల్లా జడ్పీ చైర్మన్ రామ గోవింద రెడ్డి అంద జేశారు. అలాగే మండల అధ్యక్షులు రాష్ట్ర వైస్ చైర్మన్ మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి చేతుల మీద కూడా అందజేశారు. అలాగే రెండవ బహుమతి రామ సుబ్బారెడ్డి 70000, మూడవ బహుమతి ఆచారి కొండయ్య 45000, నాలుగవ బహుమతి 30,000 దుగ్గి రెడ్డి, ఐదవ బహుమతి 15000 సిద్దయ్య స్వామి మఠం మఠాధిపతులు, వారి చేతుల మీద అంద జేశారు.ఈ బండలాగు పోటీలు చూడడానికి రాష్ట్ర నలుమూలల నుంచి అనేకమంది వచ్చారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు వైఎస్ఆర్సిపి మండల నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్ ఏఎస్ఐ గుర్రప్ప పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

## శివోహం సేవలో తమకు అవకాశం రావడం సంతోషకరం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి అన్నప్రసాద వితరణలో తమకు అవకాశం రావడం సంతోషకరమని రెడ్డి సేవా సంఘం, రెడ్ల కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో వారి సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 600 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాం ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.





## ఉగాది రంజాన్ సంబరాలు

పెద్దముడియం మేజర్ న్యూస్:ఉగాది రంజాన్ సంబరాలు మండలం లోని ఎన్ కొట్టాలపల్లి గ్రామము నందు సంబరాలు అంబరాన్ని అంటినాయి. మార్చి 30 తేదీన రాత్రి ఉగాది సందర్భముగా శ్రీ సాయి కోలాట బృందం వారిచే కోలాట ప్రదర్శన అంగరంగ వైభవముగా జరిగింది.ఈ కార్యక్రమం చూడడానికి కుల మతాలకతీతంగా హిందువులు ముస్లింలు క్రిస్టియన్లు మొత్తం పాల్గొన్నారు మార్చి 31వ తేదీ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు మసీదుకు వెళ్లి నమాజ్ చేశారు.రెండు పండుగలు పెద్ద పండుగలు కాబట్టి ఉద్యోగాల రిత్యా చదువుల రీత్యా వ్యాపారాల రీత్యా బయటి ప్రదేశాలకు వెళ్లిన వారు సొంత ఊరికి బంధువులతో చేరుకొని అందరూ అంగరంగ వైభవముగా జరుపుకున్నారు.

## పారిశుధ్యంపై చర్యలు తీసుకొంటాం



– వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లెలో పారిశుధ్య పనులపై చర్యలు తీసుకొంటామని టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. సోమవారం వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న పారిశుధ్య పనులపై పంచాయతీ సిబ్బందితో కలిసి టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయా ప్రాంతా ల్లో ఉన్న చెత్తను ప్రతి రోజూ తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని చెప్పారు. రంజాన్ పండగ సంధర్భంగా ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేయడంతో పాటు ఈద్గా, మసీదుల వద్ద పారిశుధ్య పనులు చేసినట్లు చెప్పారు. చెత్త డబ్బాల్లో ఉన్న చెత్తను తొలగించేందుకు కూడ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ హరి, మేస్త్రీ రాము పాల్గొన్నారు.